


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



నిజామాబాద్

కామారెడ్డి

సోమవారం 28 జూలై 2025 5 పేజీలు


# రాజీవ్ యువ వికాసానికి మంగళం..?

- దరఖాస్తులకే పరిమితమైన పథకం
- నిరుద్యోగుల ఆగ్రహం
- రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాణ సంకటం

2లో




**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ఏప్రిల్ నెలలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస పథకానికి ప్రభుత్వం మంగళం పాడినట్లే కనిపిస్తుంది. బీసీ ఎస్సీ, ఎస్టి, మైనార్టీ వర్గాల యువత కోసం 50 వేల నుండి నాలుగు లక్షల వరకు సబ్సిడీ రుణాలు అందిస్తా మని ప్రభుత్వం ప్రకటించడంతో పెద్ద ఎత్తున దరఖా స్తులు సమర్పించారు. తమకు సబ్సిడీ రుణాలు అందుతా యనే ఉద్దేశంతో ఖర్చుకు వెనకాడ కుండా ఆదాయ, కుల పత్రాలతో పాటు ఆన్‌లైన్ చేయించి దరఖాస్తులను స్థానిక పంచాయతీ కార్యదర్శులకు సమర్పించారు.

## ఘనంగా శ్రీ వైద్యనాథ ముక్తి క్షేత్రం

# శనీశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన

### - పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ వైద్యనాథ ముక్తి క్షేత్రం ఆలయంలో శనిశింగనాపురం కృష్ణశీల శని దేవుని కొలువు మూర్తి ప్రతిష్టాపన వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ, ఆధ్వర్యంలో శని దేవునికి ప్రాణ ప్రతిష్ట క్షయాభిషేకం, ధాన్యాభిషేకం, క్షీరాభిషేకం పాలాభిషేకం ధూప దీప నైవేద్యాలతో పూజలు చేయడం జరిగింది, శనైశ్చర ప్రతిష్టాపన నిర్వహించడం జరిగింది. అనంతరం హెూమం, పూర్ణాహుతి (మిగతా 2లో)





## జీ.పీ.ఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను

# తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం కోసం నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా (మిగతా 2లో)



# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

2లో

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



# రాజీవ్ యువ వికాసానికి మంగళం...?

**సూర్య- బిక్కనూర్**




ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ రెండవ తేదీ మొదటి విడతగా 50వేల లోపు రుణాల కోసం దరఖాస్తు చేసుకు న్న వారికి అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడం తో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. కానీ నిరుద్యోగులపై నీళ్లు చల్లు తూ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసాన్ని తాత్కా లికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడంతో తీవ్ర నిరాశ చెందారు. ప్రభుత్వం ప్రకటించిన తేదీ గడువు ముగిసి రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకంపై ఎలాంటి ప్రకటన చేయకపోవ డంతో దరఖాస్తు చేసుకున్న వేలాది మంది నిరు ద్యోగులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నా రు. కేవలం దరఖాస్తులకే రాజీవ్ యువ వికాస పథకం పరిమితమైందని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హాయంలో బీసీ ఎస్సీ కార్పొరేషన్ల ద్వా రా సబ్సిడీ రుణాలను అందించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ యువ వికాసం ద్వారా సబ్సిడీ రుణాలు అంది స్తామని చెప్పడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురి ంచాయి. దానికి అనుగుణంగా పెద్ద ఎత్తున నిరు ద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం నుండి ఇప్పటివరకు రాజీవ్ యువ వికాసం పై ఎలాంటి ప్రకటన రాకపోవడంతో రానున్న స్థాని క సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాజీవ్ యువ వికాస పథకం ప్రాణ సంకటంగా మారిం ది. ఇప్పటికైనా రాజీవ్ యువ వికాస పథకం ద్వారా సబ్సిడీ రుణాలను అందించాలని నిరు ద్యోగులు కోరుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు అధికారులు గుర్తించిన లబ్ధిదారులకు రాజీవ్ యువ వికాసం కింద సబ్సిడీ రుణాలు అందిస్తే కాంగ్రెస్ పార్టీకి లబ్ధి చేకూరుతుందని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులే చర్చిం చుకుంటున్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

శ్రీరామ గార్డెన్లో నిర్వహించిన ఆర్యవైశ్య పట్టణ సంఘం, అనుబంధ సంఘాల విజయోత్సవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅ తిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలు, అధ్యక్షా %ద% కార్యదర్శులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు 1944 లో స్థాపించిన ఆర్యవైశ్య సంఘానికి ఒక ఘనమైన చరిత్ర ఉందన్నారు. ఆర్య వైశ్యులు అంటేనే సమాజంలో సేవకు మారు పేరుగా అన్నదాన కార్యక్రమాల నుండి విద్య, వైద్యం, ఆధ్యాత్మికంగా అన్ని రంగాలలో సేవలందిం చడంలో ముందుంటారన్నారు. సంపద సృష్టించడంలోకూడా ముందుంటూ 80% పన్నులను ప్రభుత్వలకు చెల్లిస్తున్నారని, ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల్లో కూడా మన సేవ ఉన్నందుకు గర్వాంగా ఉందన్నారు. అన్ని రంగాలలో ముందున్న మనం ఒక రాజకీయ రంగంలో వెనుకపడిపోతున్నాం. అని రాజకీయ ంగా కూడా ఆర్యవైశ్యులు ఎదగాలి ప్రభుత్వ ఏర్పాటులో మనం కీలక పాత్ర పోషించాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళు అయినా అగ్ర వర్ణాల పేదల అభివృద్ధి గురించి ఏ నాయకుడు ఆలోచించలేదని బిజెపి మోదీ అధికారంలోకి వచ్చాక అగ్రవర్ణంలో ఉన్న పేదల గురించి ఆలోచించి %జుఔ% రిజర్వేషన్ 10% కల్పించిన ఘనత మోదీ కి బిజెపి పార్టీకి దక్కుతుంది. ఆర్యవైశ్య పట్టణ సంఘం దాని అనుబంధ సంఘాల ఎన్నికల్లో ధర్మం గెలిసింది అనడానికి ఎటువంటి సందేహం లేదన్నారు. ధర్మాన్ని నిలబెట్టుటకు ఆనాడు కురుక్షేత్ర యుద్ధం జరిగితే ఈనాడు ప్రజాస్వామ్యంలో ప్రజల చేత, ప్రజల కొరకు జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ధర్మం నిలపడి గెలిచింది అనేది వాస్తవం అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఈ ఆర్యవైశ్య పట్టణ సంఘ ఎన్నికల గురించి




కొంత మంది ఎక్కువ ఆలోచి స్తున్నారు ఆలా అలోచించి చివరికి నవ్వులపాలు కావద్దని విజ్ఞప్తి చేసారు. ఓటమిని అంగీకరించడం కూడా విజయ ానికి తొలిమెట్టు అవుతుందని దానికి తనే నిదర్శనం అని తెలియజేసారు. నూతనంగా గెలిసిన వారందరిని అభినందిస్తూ ఈ గెలుపుతో తమ బాధ్యత మరింత పెరిగిందనే విషయం నూతన అధ్యక్షా %ద% కార్యవర్గం గుర్తుపెట్టుక ోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సంఘ అభివృద్ధిలో కృషి చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా,మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా, ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా, ప్రధానకార్యదర్శి ఇల్లేందుల ప్రభాకర్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు షురూ..

**- సెప్టెంబరు 30లోపు ఫినిష్..!**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు షురూ. సెప్టెంబరు 30లోపు ఫినిష్ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సన్నద్ధమవుతోంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది, ఇతర సామగ్రి వివరాలను నిర్ణీత నమూనాలో సమర్పించాలని సూచించింది. ఓటర్ల జాబితా, విడతల వారీ ప్రణాళికను సిద్ధం చేయాలన్న ఎస్ఈసీ.. సెప్టెంబరు 30 లోపు ఎన్నికలు పూర్తి చేయాలని స్పష్టం చేసింది. దీంతో జిల్లా యంత్రాంగాలు ఎన్నికల నిర్వాహణకు సన్నాహాలను ప్రారంభిం చనున్నాయి. ప్రభుత్వము ఎట్టకేలకు దిగి వచ్చింది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా స్థానిక సంస్థల్లో అధికార పార్టీ కాంగ్రెస్ హస్తగతం చేసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుంది ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత ఉన్నప్పటికీ రైతులను తమ వైపు తిప్పుకునేందుకు రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పినట్టు అయిందని ప్రభుత్వం భావిస్తుందని ఏదేమైనా రైతులరుణ మాఫీతోపాటు రైతు పెట్టుబడుల అందించడంలో ఆలస్యమవడంతో కొంత వ్యతిరేకత ఉన్న మాట వస్తే ఏది ఏమైనా మెజార్టీ స్థానాలను అధికార పార్టీ కైవసం చేసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది . ఇట్టకేలకు హైకోర్టు మొట్టి కాయలతో రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఎన్నికలను నిర్వహించడానికి అధికారులను సమాయత్తం చేస్తున్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

**సూర్య- మోపాల్**



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని, నిజామాబాద్, భోదన్, అర్మూర్, పరిధిలోని అన్ని ప్రాంతాలలో భారీ వర్షాలుకురుస్తున్న నేపత్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో వర్షాలు పడుతున్న నేపత్యంలో నీటి నిల్వలు లోతట్టు ప్రాంతాలలో వరద ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. చేరువుల కింది భాగంలో మత్తడి నీరు పోస్తుందని అటు వైపు వెళ్లకుండా దూరంగా ఉండాలన్నారు. ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూసించారు. విద్యుత్ తీగలు తెగిన చోట దూరంగా ఉండాలన్నారు. తమ పిల్లలను ఒంటరిగా, స్నేహితులతో ఈతకు పంపవద్దని, పిల్లల గురించి తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని బాధ్యత తల్లిదండ్రులపై ఉందని గుర్తు చేశారు. ఏదైనా ప్రమాదం జరగక జాగ్రత్తలు ముందు తీసుకోవడ%శీ% ముఖ్యమని, స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకూడదని చేప్పారు. రోడ్డు పై వెళ్ళేటప్పుడు చెట్లు పడతాయని జాగ్రత్తగా వెళ్లాలని చూసించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండ హెల్మెంట్ ధరించాలని, ఏమైన సమస్య ఎదురైతే, సంబందిత పోలీసులకు దయాల్ 100 సమాచారం అందించాలని కోరారు.

## ఘనంగా శ్రీ వైద్యనాధ ముక్తి క్షేత్రం శనీశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన

**(మొదటి పేజి తరువాయి)**

కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పూర్ణాహుతి సమయంలో స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి హాజరై పూజలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు తాను ముందు ఉంటానని భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి కొరకు కామారెడ్డి జిల్లా నుండి ఎంతోమంది భక్తులు ఉన్నారని అందరు కూడా ఈ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ గంగారం ఆంజనేయ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి క్షేత్రంగా శనైశ్చర ప్రతిష్టాపన కామారెడ్డి జిల్లాలో నెలకొల్పడం కామారెడ్డి జిల్లా ప్రజలు చేసుకున్న పూర్వజన్మ సుకృతమని తెలిపారు.శనైశ్చర క్షేత్రాన్ని దర్శించుకోవడానికి మహారాష్ట్ర, తమిళనాడుకు వెళ్లవలసిన అవసరం లేదని, మీకు ఎలాంటి శని దోషాలు ఉన్న తొలగించే శనైశ్చర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం చేసుకోవడం జరిగిందని, కామారెడ్డి ప్రజలు చేసుకున్న పుణ్యఫలం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లింగ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నిమ్మల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాలకిషన్, లక్ష్మీరాజ్యం, రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి అనిల్ కుమార్, సహాయ కార్యదర్శులు దేవేందర్ ధర్మరాజు కృష్ణ గౌడ్ ఇతర సభ్యులు, మహిళా భక్తులు తదితరులు భారీ ఎత్తునపాల్గొన్నారు.

## జీ.పీ.ఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**(మొదటి పేజి తరువాయి)**

నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 60 మంది అభ్యర్థులకు గాను, 46 మంది హాజరయ్యారని, 14 మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు 305 మంది అభ్యర్థులకు గాను 271 మంది హాజరయ్యారని, 34 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. కాగా, లైసెన్స్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ లో జరిగే ప్లాటింగ్ పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల సమావేశం

**- 1999-2000 సంవత్సరం బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**సూర్య (బీబీపేట్)**



మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ రోజు1999- 2000 సంవత్సరంలో 10 వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా 25 సంవత్సరాల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో కాశీనాథ్ శర్మ,మాధవరెడ్డి,గోవర్ధన్ రెడ్డి,విజయ్ కుమార్,సుతారి అంజయ్య, తుమ్మ రామచంద్రం, ఎదుల్ల ఇంద్రసేనారెడ్డి,కిష్టరెడ్డి, ఆనందరావు, విశ్వమోహన్, ఎల్లము,రమేష్ శర్మ లు పాల్గొనడం జరిగింది. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకు న్నప్పుడే ఉపాధ్యాయులకు ఎనలేని ఆనందం కలుగుతుందని,కష్టాలకు కృంగిపోకూడదని జీవిత లక్ష్యాన్ని చేరుకునేంతవరకు విశ్రమించకూడదని పూర్వ విద్యార్థులకు సూచించారు.సమాజ శ్రేయస్సుకు సాధ్యమైనంత వరకు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు.పూర్వ విద్యార్థులు వారు 25 సంవత్సరాల క్రితం పాఠశాలలో పొందిన అనుభవాలను పంచుకుని ఆనందంతో గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో గౌడ బిడ్డల భాగస్వామ్యం ఉందనే విషయాన్ని మర్చిపోవద్దు

**- జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ - గౌడ కులస్తులను కల్తీకల్లు పేరిట వేధిస్తే ఊరుకోం**

**- ప్రతి గ్రామంలో గౌడ కులస్తులకు 5 ఎకరాలు కేటాయించాలి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో గౌడ బిడ్డల భాగస్వామ్యం ఉందనే విషయాన్ని మర్చిపోవద్దు అని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ అన్నారు. గౌడ కులస్తులను కల్తీకల్లు పేరిట వేధిస్తే ఊరుకోం హెచ్చరించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో గౌడ బిడ్డల భాగస్వామ్యం ఉందనే విషయాన్ని మరిచిపోవద్దన్నా రు. కామారెడ్డి పట్టణంలో విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎక్సైజ్ అధికారుల తీరును నిరసిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. కల్తీ కళ్ళు పేరిట వేదిస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం



ఎక్సైజ్ అధికారులతో ఎన్నడూ లేని విధంగా కల్తీ కల్లు పేరిట దాడులు చేయడం తగదని హెచ్చరించారు. కల్తీ కల్లు పేరిట గౌడ వృత్తిని నిర్వీర్యం చేసి లిక్కర్ మాఫియా కు కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుం దన్నారు. ఈ విధంగా దాడులుచేస్తే గౌడబిడ్డలు చూస్తూ ఊరుకోరని తిరుగుబాటుకు సిద్ధమవుతారని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం డబ్బులు ఇవ్వవద్దు....



**సూర్య-బిక్కనూర్**

ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరు డబ్బులు ఇవ్వ వద్దని మండలంలోని కాచాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గన్నమనేని నర్సింగరావు సూ చించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కా చాపూర్ గ్రామంలో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని కొందరు డబ్బులు అడుగు తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ సీఎం రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఇళ్లను మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు. ఇండ్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వారి పట్ల ఎవరు నమ్మవద్దని తెలిపారు. ఇల్లు ఇప్పిస్తా మని ఎవరైనా డబ్బులు అడుగుతే తమ దృష్టికి తీసుకురావాలని ఆయ న సూచించారు. అన్ని వర్గాల సంక్షేమా నికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నిజామాబాద్ జిల్లాలో ఉచిత చేప పిల్లల పంపిణీ ఎప్పుడు?

**- జిల్లా గంగపుత్రుల ఆవేదన - పూర్తి కాని టెండర్ల పక్రియ**

**- ఉచిత పంపిణీ పథకం పై నీలి నీడలు**

**సూర్య - మోపాల్,**



నిజామాబాద్ జిల్లాలో ఇప్పటి వర కు ఉచిత చేపపిల్లలు పంపిణీ చే యలేదు. చేప పిల్లల ఉచిత పంపి ణీ పథకం పై నీలి నీడలు కమ్ముకు ంటున్నాయి. జులై 5దో వారానికి వచ్చిన ఇప్పటి వరకు టెండర్లు జరుగ లేదు ఈ పథకం అమలు కోసం మత్యాశాఖ పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలపాల్సి వుంది. జిల్లాలో అరేళ్లుగా చేప పిల్లల పథకం నడుస్తుంది. ప్రభుత్వం 90 కోట్ల మేర చేపపిల్లలను కొని చెరువుల్లో వేయిస్తుంది.వాటిని మత్స్యకారు లు పట్టుకొని విక్రయించి జీవనోపాధి పొందుతున్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ లో టెండర్లు పిలిచి మేలో ఆ పక్రియను పూర్తి చేసి జులై లో పంపి ణీ చేసే వారు గత ఏడాది జూలై మొదటి వారంలో టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్ల కు బిల్లులు బకాయిలు ఇతర సమస్యలతో అక్టోబర్ లో పంపిణీ చేపట్టా రు. ఏటా 100 కోట్లతో 90 కోట్ల చేప పిల్లల పంపిణి జరగగా 2024-25 సంవత్సరంలో రూ 34.92కోట్లతో 20.25 కోట్ల చేపపిల్లలను మాత్ర మే పంపిణీ చేశారు.జిల్లాలో 350 మత్స్య సహకార సంఘాలు ఉన్నా యి. 600 పైనే చెరువులు, కుంటలు, ఉన్నాయి ఈ చేరువుల పై పూర్తిగా ఆధారపడ్డ గంగపుత్రులు, ఎప్పుడు ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తారని ఎదురు చూస్తున్నారు.

## సి ఎం ఆర్ చెక్కుల పంపిణి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డి సహకారంతో వచ్చిన 10 సిఎంఆర్ఎఫ్ చెక్కులను మొత్తం నగదు 2,18,000 వేల రూపాయలు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో లబ్ధిదా రులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తౌట్ అర వింద్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, బాల్కొండ మండ లం మైనారిటీ అధ్యక్షులు షేక్ జావిద్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షు లు పెసరి వివేకానంద్, యూత్ జనరల్ సెక్రెటరీ తేజ,నాయకులు యూను స్, కుందారం శ్రీనివాస్, విద్యాసాగర్, సంతోష్ గౌడ్, బిట్టు,మజార్, గోపూ ఉషన్న, గడ్డం రవి, షేరు,రియాజ్, ధోన్పాల్ సాయన్న, మెట్టు అశోక్, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విశ్వ గాయత్రీ యజ్ఞ సమితి ఆధ్వర్యంలో ఇంటింటా గాయత్రీ యజ్ఞము

**సూర్య ఇందూర్**



విశ్వ గాయత్రి యజ్ఞ సమితి ఆద్వర్యంలో శ్రావణమాసం సంద ర్భంగా ఇంటింటా గాయత్రి యజ్ఞ కార్య క్రమాలు నిర్వహిస్తు న్నారు. అందులో భాగంగా ఆదివారం నిజా మాబాదు నగరంలోని సాయికృప నగర్లో ఉన్న యెర్రగుంట కృష్ణవేణి వంశీ దంపతుల స్వగృహం లో యజ్ఞ కార్యక్రమం చేశారు. సుదర్శన ముని పౌరోహిత్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో విశ్వ గాయత్రి యజ్ఞ సమితి అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి మాట్లా డుతూ తమ సమితి ఆద్వర్యంలో ప్రతీ యేటా శ్రావణ మాసంలో ఇంటింటా గాయత్రి యజ్ఞ కార్యక్రమాలు నిర్వహి స్తున్నామన్నా రు.యజ్ఞం వల్ల కాలుష్య నివారణ జరిగి వాతావరణ శుద్ధి జరుగు తుందన్నారు. చెట్లను నరకడం, ప్లాస్టిక్ వాడకం వంటి వాటివల్ల ఎన్నో రోగాలు వస్తున్నా యని వాటి నివా రణకు యజ్ఞం ఒక మార్గమని ఆమె పేర్కొన్నారు. యజ్ఞం వల్ల ఇంట్లో పరి సరాల్లో రోగక్రిములు నశించ డంతో పాటు పవిత్రత ప్రశాంతత లభిస్తుంద ని రాజేశ్వరి చెప్పారు. కార్య క్రమం లో విశ్వ గాయత్రి యజ్ఞ సమితి ఇందూ రు వ్యవస్థాపక అధ్యక్షుడు బైస లక్ష్మీనర్సయ్య ,సభ్యురాలు సులోచన తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ లో సిబ్బంది లేక ప్రజల అవస్థలు

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ మండల కేంద్రం లోని విద్యుత్ కార్యా లయం లో సిబ్బంది లేక ప్రజలు నానా అవస్థలు పడుతు న్నారు ఏ చిన్న ఇబ్బంది వచ్చిన ప్రజలు కష్టాలు పడుతున్నారు. మండల విద్యుత్ అధికారి ఏ ఈ ,సబ్ ఇంజనీర్, లైన్ మెన్ తదితర సిబ్బంది లేకపోవడం తో ఒక లైన్ ఇన్స్పెక్టర్ ఒక జూనియర్ లైన్ మెన్ తో నెట్టుకొస్తున్నారు. సమయానికి పనులు కాక నానా అవస్థలు పడుతున్నారు. ఆదివారం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం వరకు మండల కేంద్రంలో లోఓల్టేజ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఇళ్లలో విద్యుత్ పరికరాలు కాలి పోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చెస్తున్నారు. ఉన్న ఇద్దరు సిబ్బంది ఆదివారం అనారోగ్యం బారిన పడటం తో ఉదయం నుండి పనులు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సిబ్బందిని నియమించి ప్రజల అవస్థలు తీర్చాలని కోరుతున్నారు.

## చిన్నారులకు భగవద్గీత పాఠాలు..

**సూర్య - బాన్సువాడ రూరల్.**



బాన్సువాడ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం చిన్నపిల్లలకు ఉచితంగాభగవద్గీత క్లాసులు తీసుకున్నారు. అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం చేపట్టారు. 50 మంది చిన్నారులు భగవద్గీత క్లాసులకు హాజరై శ్లోకాలు నేర్చుకున్నారు. మాతాజీలు కంకణాల పవిత్ర, నార్ల భాగ్య ఉచితంగా భగవద్గీత పాఠాలు బోధించారు.ఈసందర్భంగా నిర్వాహకులు శంకర్ గురుస్వామి మాతాజీ లను, పిల్లలను అభినందించారు. సంస్కృతి సాంప్రదాయాలు పిల్లలకు నేర్పి ంచి బావి భారత పౌరులుగా తయారు చేయాలని సూచించారు. చిన్నప్పటి నుంచి భగవద్గీత పిల్లలకు నేర్పాలని, పిల్లలకు మనోధైర్యం, భవిష్యత్తుపై ధీమా, భగవంతుని లీలలు అర్థం అవుతాయన్నారు. చిన్నప్పుడు నుంచి భగవద్గీత గురించి క్షుణంగా తెలుసుకుంటే సన్మార్గంలో జీవించగ లుగుతా మన్నారు.పరులకు సాయపడడమే కాకుండా, ఇతరులకు అన్యాయం చేయ కుండా జీవించినప్పుడే మనిషి జీవితానికి స్మార్థకతని భగవద్గీత తెలియజే స్తుందన్నారు.

## బహుజన అలాయ్ బలయ్ సభకు తరలి వెళ్ళిన నాయకులు

**సూర్య- బాన్సువాడ రూరల్.**



కామారెడ్డి కళాభా రతిలో ఆదివారం నిర్వహిస్తున్నటు వంటి రాజ్యాంగ పరిరక్షణ బహుజన అలైబలై సభకు బాన్సువాడ మండ లం బోర్లం గ్రామం నుంచి అంబేద్కర్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.రాష్ట్ర కార్యదర్శి నరసింహులు అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలుఆధ్వర్యంలో దళిత నాయకులు తరలి వెళ్లారు. బోర్లం అంబే ద్కర్ సంఘం నాయకులు జగ్గా ఆనంద్ ,డి రాజ్ కుమార్, మాల సంఘం అధ్యక్షులు బేగరి కొత్తపల్లి సాయిలు, మాల మహానాడు పోతురాజు సాయి లు ,గుజ్జరీ గంగారం ,మన్నె సురేష్ ,కుమ్మరి గంగారం, బేగరి సాయిలు, మోచి గంగారం, గౌరీ శ్రీహరి తదితరులు న్నారు.

## పచ్చదనంతో ఆరోగ్యం

**- మహమ్మద్ గౌస్**

**సూర్య -బాన్సువాడ రూరల్**



పరిసరాలు పచ్చదనంతో ఉంటే ఆరోగ్యంగా ఉంటామని కాంగ్రెస్ యువ నాయకులు మహమ్మద్ గౌస్ పేరు కొన్నారు. ఆదివారం బాన్స్వాడ పట్నంలోని 13వ వా ర్డులో ఆయన ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడా రు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పచ్చదనం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచా రం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు పిలుపు మేరకు బాన్సువాడలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేస్తున్న అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కల పంపిణీ కార్యక్రమం తో పాటు, పచ్చదనాన్ని పెంచి పోషించడానికి కృషి చేయాలన్నారు.

## పరుగు పందెం పోటీలలో పట్టణ క్రీడాకారుల ప్రతిభ

**సూర్య- బిక్కనూర్**




సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఆఫ్ మారథన్ పరుగు పందెంలో బిక్కనూర్ పట్ట ణానికి చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు ఉత్తమ ప్రతిభ కనబరిచిన పరుగు పందెం క్రీడాకారులు భరత్ రాజ్, శ్రీనిధి, నంది ని, అఖిల్, శేఖర్, ఠాగూర్, శ్రేయస్ లను అభినందించి 5 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పరువు పందెం క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో రాణించాల ని కోరారు. పరుగు పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మండల వాసులు అభినందించారు.

# జేసీఐ శిక్షణ శిబిరానికి తేజస్వి తిరునగరి...

**సూర్య ఇందూర్**

హైదరాబాద్ లో జోన్ 12, హైదరాబాద్ నవ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జేసీఐ స్పీచ్ క్రాఫ్ట్- 2.0 శిక్షణ శిబిరానికి తేజస్వి తిరునగరి హాజరు అయ్యారు.జేసీఐ లో ట్రైనర్ గా అవడానికి ఇట్టి శిక్షణ తప్పనిసరి హాజరై ఉండాలి ఇట్టి శిబిరం లో 30 సభ్యులకు మాత్రమే అనుమతిని ఇస్తారు. పైలెట్ (ట్రైనర్) గా నేషనల్ ట్రైనర్ డా.శివ సత్యనారాయణ, కో పైలెట్ లు గా నేషనల్ ట్రైనర్ లు డా.శ్రీ చందన, సత్యవాణి శిక్షణ నైపుణ్యాలను



నేర్పిస్తారు.తేజస్వి తిరునగరి తండ్రి జేసీఐ ఇందూర్ పూర్వ అధ్యక్షునిగా వ్యవహరించారు, ప్రస్తుతం వారు మోటివేషనల్ శిక్షణుడిగా సేవల ందిస్తున్నారు. తేజస్వి రాసిన " ది పర్సూట్ ఆఫ్ హ్యాపీనెస్"పుస్తకాన్ని ట్రైనర్ లకు అందించినారు, ట్రైనరలు తేజస్వి ని అభినందించారు.కార్యక్రమం లో జోన్ 12 అధ్యక్షులు చతుర్వేది, పూర్వ జోన్ అధ్యక్షులు డా. రవికాంత్, నల్ల సంతోష్ అతిథులుగా మరియు ఉపాధ్యక్షులు సంకీత్ జైన్, జోన్ డైరెక్టర్ (శిక్షణ విభాగం) నార్లపురం రాజు, కార్యక్రమం చైర్మన్ వజ్జ మహేందర్, ట్రైనర్ రఘునందన్, హోస్ట్ అధ్యక్షురాలు స్వప్న అరెల్లి, మరియు రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర పరీక్ష శిబిరము

**సూర్య (బీబీపేట్)**



మండల కేంద్రం లో ఆదివారం నాడు బీబీపేట వాసవి క్లబ్ ఆవరణలో ఉచిత నేత్ర పరీక్ష శిబిరము నిర్వహించినారు. కృష్ణ సాయి ఐ హాస్పిటల్ సిద్దిపేట మరియు సెంటర్ ఫర్ సైట్ ఆధ్వర్యంలో బీబీపేట గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీ బచ్చు కృష్ణమూర్తి మరియు డాక్టర్ శ్రీ పెద్ది శ్రీపతి గారి ఆధ్వర్యంలో 162 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 35 మంది గాను శస్త్ర చికిత్సకు అవసరమని డాక్టర్ తెలిపినారు.శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఉచితము గా సిద్దిపేట లో గల కృష్ణ సాయి హాస్పిటల్ చేస్తా మని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ సైట్ నిర్వాహకులు హరీష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం, కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం, మాజీ డిప్యూటీ గవర్నర్ విశ్వ ప్రసాద్, అంతర్జాతీయ కోఆర్డినేటర్ భాశెట్టి నాగేశ్వర్, నిల బైరయ్య, గాంధారి సిద్ధరాములు, పెద్ది నాగేశ్వర్, హరి ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ వాగుకు తాత్కాలిక రహదారిని ఆర్ అండ్ బి అధికారులతో ఏర్పాటు చేయించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా లోని రా మారెడ్డి మండల కేంద్రం లోని గంగమ్మ వాగులో నిన్న నీటి ప్రవాహం ప్రమాదకరంగా పెరగడంతో రహదారి శాఖ (R&B) అధికారులు వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారిని తాత్కాలికంగా మూసివేశారు. దీంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరా యం ఏర్పడింది. ఈ రోజు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గంగమ్మ వాగు ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. నూతనంగా నిర్మించిన వంతెనకు వెంటనే అప్రోచ్ రోడ్లు నిర్మించాలంటూ R&B అధికారులను ఆదేశించారు. అధికార యంత్రాంగం వేగంగా స్పందించి అప్రోచ్ నిర్మాణం పూర్తిచేసింది. ఇక, ఈ సమస్య పరిష్కారానికి సంబంధించి స్థానిక ఎమ్మెల్యే గారు కూడా సంబంధిత అధికారులకు తగు సూచనలు చేసారు. ప్రస్తుతం వాహనాలు కొత్త వంతెన మీదుగా సురక్షితంగా సాగుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం మరియు ప్రజాప్రతి నిధుల చొరవతో తక్షణ స్పందన సాధ్యమవడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి అధికారి మోహన్ ఏఈలో తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో పెరిగిన నీటిమట్టం..

**సూర్య- నవీపేట్**



ఎగువ ప్రాంతంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వర్షాకాలం ప్రారంభమయ్యాక మొదటిసారి ఆదివారం ఉదయం నుంచి యంచ వద్ద గల గోదావరి నదిలో భారీగా నీటిమట్టం పెరిగి గోదావరి నది నిండుగా ప్రవహిస్తుండటంతో 20వేల క్యూసెక్కుల వరద నీరు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ లో చేరుతుంది. వరద ప్రభావం మరింత పెరిగే అవకాశాలు ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు హెచ్చరిస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల సమావేశం

**- 1999-2000 సంవత్సరం బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**సూర్య (బీబీపేట్)**



మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ రోజు1999- 2000 సంవత్సరంలో 10 వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా 25 సంవత్సరాల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో కాశీనాథ్ శర్మ,మాధవరెడ్డి,గోవర్ధన్ రెడ్డి,విజయ్ కుమార్, సుతారి అంజయ్య,తుమ్మ రామచంద్రం, ఎదుల్ల ఇంద్రసేనారెడ్డి,కిష్టరెడ్డి, ఆనందరావు,విశ్వమోహన్,ఎల్లము,రమేష్ శర్మ లు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే ఉపాధ్యాయులకు ఎనలేని ఆనందం కలుగుతుందని, కష్టాలకు కృంగిపోకూడదని జీవిత లక్ష్యాన్ని చేరుకునేంతవరకు విశ్రమించకూడదని పూర్వ విద్యార్థులకు సూచించారు.సమాజ శ్రేయస్సుకు సాధ్యమైనంత వరకు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు.పూర్వ విద్యార్థులు వారు 25 సంవత్సరాల క్రితం పాఠశాలలో పొందిన అనుభవాలను పంచుకుని ఆనందంతో గడపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కందకుర్తి గోదావరి నదిలో సంతరించుకున్న జలకళ

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నదిలో జలకళ తో సంతరిం చుకుంది. ఆదివారం గోదావరి నదిలోకి ఎగువ ప్రాంతం నుండి భారీ ఎత్తున వరదనీరు చేరుకోవడంతో నదిలో గల పురాతన శివాలయం వద్ద గోదావరి పరవళ్ళు తొక్కుతూ నిండుకుండ లాగా ప్రవహిస్తోంది. గోదావరి, హరిద్ర, మంజీరా నదుల నుండి భారీ ఎత్తున వరద నీరు ప్రవహించడంతో దిగువ ప్రాంత మైనటువంటి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి నీరు చేరుకుంటుంది. నది ప్రవహించడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి.

## నేలకొరిగిన భారీ మర్రి వృక్షం తొలగింపు

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని కేకేవై రోడ్డుపై ఆదివారం భారీ మర్రి వృక్షం నేలకొరిగి ంది.గత నాలుగు రోజులుగా విస్తరంగా వర్షాలు పడడంతో ఈ మర్రి వృక్షం రోడ్డుకు అడ్డంగా పడింది.ఆసమయంలో వాహనాలు,బాటసారులు వెళ్ళక పోవడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.రోడ్డు పై రాకపోకలకు అంతరాయం కలగడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై దీపక్ కుమార్ రోడ్డుకు అడ్డంగా నేలకొరిగిన



భారీ మర్రి వృక్షాన్ని జెసిబి సహాయంతో తొలగించారు.దీంతో రాకపోకలు ప్రారంభమయ్యాయి.

## నగరంలో సినీనటి అషికా రంగనాథ్ సందడి..

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సినీనటి హీరోయిన్ ఆషిక రంగనాథ్ సందడి చేసింది.జిల్లా కేంద్రంలోని నిఖిల్ సాయి చౌరస్తా వద్ద పద్మం సిల్వర్ జ్యువెలరీ షోరూంను నటి ఆశిక రంగనాథ్ ప్రారంభించారు. నిజామాబాదులో సిల్వర్ జ్యువెలరీ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆశికా పేర్కొన్నారు.నేటి యువత, మహిళల టేస్టుకు తగిన జ్యుయలరీ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే షోరూమ్ లో రకరకాల సిల్వర్ జ్యువెలరీ తక్కువ ధరలకే అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఆమెను చూసేందుకు ఫ్యాన్స్ అక్కడికి తరలివచ్చారు. ఈ సందర్భంగా స్టెప్పులు వేసి ఫ్యాన్సును అలరించింది. ఈ కార్యక్రమంలో సిల్వర్ జువెలరీ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రెండోవ పంథా నూతన కార్యవర్గం ఎన్నిక..!!!


**సూర్య బాల్కొండ/ ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం రెండోవ పంథా నూతన కార్యవర్గంను ఆదివారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షులుగా దుంపేటి లక్ష్మీరాజం, ఉపాధ్యక్షులుగా బిజ్జి సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల జీవన్, జాయింట్ సెక్రటరిగా చిలువేరి గంగాధర్, క్యాషియరుగా దొంతుల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ సభ్యులుగా జోగు నర్సయ్య ,పెంటు గంగాధర్, జోగు నరేంధర్, టెంట్ శ్రీనివాస్, బ్రహ్మదండి చిన్నాయ్య, వడ్లకొండ రమేష్, పెండెం జ్ఞానేశ్వర్, బ్రహ్మదండి లింగం, తాటిపాముల కృష్ణహరి, మద్దెల నర్సింలు, కస్తూరి నారాయణ, పెండెం జనార్ధన్, జోగు అనిల్ తదితరులను ఎన్నుకోవడం జరిగిందని సంఘ పెద్దలు తదితరులు తెలిపారు..

## రైతన్నలు... జర భద్రం

**సూర్య రెంజల్**



పంటలు వేసిన నుంచి రైతన్నలు అప్రమత్తంగా ఉండాలి. దుక్కిదున్ని ంది మొదలు కొన్ని పంట చేతికొచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలి. రెంజల్ మండల కేంద్రంలోని బందల్ల శివారులో రైతు పొలం వద్ద బోరు మోటర్ డబ్బాలో పాములు ఉండడంతో రైతు భయాందోళనకు గురయ్యారు.పంట పొలాల వద్దకు వెళ్లి బోరు మోటర్ ను చాలు చేయడానికి వెళ్లే సమయంలో రైతులు డబ్బా వద్ద అలజడి చేస్తూ డబ్బాను తెరవాలని సూచిస్తున్నారు. వర్షాకాలంలో విష పురుగుల వల్ల ప్రమాదాలకు గురై ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని, రైతన్నలు జర భద్రంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## తాళం వేసి వున్నా ఇళ్లలో చోరీ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ గ్రామానికి చెందిన పుట్టి సుమంతి అనే మహిళ ఇంట్లో శనివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి చేతి వాటం చూపించారు, పోలీస్ వారు తెలిపిన వివరాలు 6.7 తులాల బంగారు, 6 తులాల వెండి ఆభరణాలు మరియు 43 అంగుళాల సోనీ ఎల్ ఈ డి టీవీను అపహరించారు. దొంగలు గేట్ దూకి, తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై కే. శైలందర్, బాల్కొండ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అని తెలిపారు.


# భారత రాజ్యాంగ సంరక్షణ బహుజనుల పంతం కావాలి

## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి, జిల్లా ప్రతినిధి**

భారత రాజ్యాంగ సంరక్షణ బహుజనుల పంతం కావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.రాజ్యాంగాన్ని రద్దుచేసి మను వాదాన్ని తీసుకురావాలని కలలు కంటున్నా పార్టీలను ఓడించాలని షబ్బీర్ అలీ అన్నారు.బహుజన అలయ్ బలయ్ కార్యక్రమం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని షబ్బీర్ అలీ మాట్లాడుతూభారత రాజ్యాంగ సంరక్షనే బహుజనుల పంతం కావాలన్నారు.అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న బిజెపి అహంకారాన్ని రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా అడ్డుకున్నా మన్నారు.రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్ని తీసుకు రావాలనుకుంటున్న కలలు కలలుగానే మిగిలిపోతాయ న్నారు.కంచె ఐలయ్య లాంటి మేధావులు ఈరోజు బయటకు వచ్చి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నారని అన్నారు.దేశంలోనే మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలో నే 42% శాతం రిజర్వేషన్ అమలు మొదలు పెడుతున్నా మనీ తెలిపారు. స్థానిక ఎన్నికల్లో మనమందరం ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి సత్తా చాటండి పిలుపునిచ్చారు.బహుజనులందరూ





ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మన రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బహుజన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీల హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి లాంటి మహానుభావుల ఆశయాలను కొనసాగి ద్దాం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించి పెట్టిన హక్కులు, రిజర్వేషన్లు నేడు ప్రమాదంలోకి నెట్టబడుతున్నాయని అన్నారు.మన హక్కుల కోసం నిలబడి కొట్లాడవలిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.విద్య, రాజకీయ, సాంఘిక ఆర్థిక, అసమానతలు రూపుమాపేందుకు బీసీ, ఎస్టి, ఎస్సి, మైనార్టీల మైన మనమందరం ఒక్కటై దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిమన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని అన్నారు.

# రాష్ట్రంలో వాటా కోసమే ముదిరాజుల కొట్లాట.

## - కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డి పెట్ మండలంలోని జలల్పూర్ గ్రామంలో ముదిరాజ్ రాజకీయ చైతన్య సమావేశంలో పాల్గొని ముదిరాజ్ జండాను జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ ఆదివారం, ఆవిష్కరించారు. గ్రామంలో డీజే పాటలతో ముదిరాజ్ ల ఐక్యత నినాదలతో టపాసులతో మారు మోగింది,భారీ ర్యాలీ నీ జలల్పూర్ గ్రామంలో నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో సరైన న్యాయం జరగడం లేదని, అన్ని రకాలుగా అన్యాయమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజులకు రావాల్సిన ఆర్థిక, రాజకీయ,విద్య,ఉపాధి ఉద్యోగాలలోవాటా"కోసమే తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిరంతరం,ఉద్యమిస్తుందన్నారు. కామారెడ్డి జిల్లాలో గ్రామ, గ్రామాన ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటును ప్రభుత్వమే చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు హైకోర్టు ఆదేశాల మేరకు, నిపుణుల కమిటీ ఇచ్చిన





నివేదిక ప్రకారం మత్స్య శాఖ కమిషనర్ ఆదేశాలు జారిచేశారని తెలిపారు. అనంతరం ఎల్లారెడ్డి మండలం ముదిరాజ్ అధ్యక్షులు కొండమ్ గారి (ప్యాలాల)రాములు మాట్లాడారు ప్రతీ ముదిరాజ్ కుటుంబం తమ పిల్లలను ప్రభుత్వ గురుకులాల్లో చదివించేలా,ప్రయత్నించాలని కోరారు. ఇందుకు ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ప్రోత్సహించాలని సూచించారు. చదువుతోనే సంస్కారం, ఆర్థిక ప్రగతి, రాజకీయ చైతన్యం,కల్గుతుందన్నారు. గ్రామంలోని అన్ని కులాలతో కలిసిమెలిసి ఉంటూ రాజకీయ అధికారాన్ని ఛేజిక్కించు కోవాలని జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ కోరారు. పెద్దమ్మ తల్లి గుడి నిర్మానానికి ప్రతీ గ్రామానికి 50/- లక్షల రూపాయకు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని, డిమాండ్ చేశారు. ఓటు హక్కు తోనే ప్రభుత్వంలో మన వాటా సాదించుకోవచ్చని, రాబోయే ఎన్నికల్లో మన ఓటు.. మన నాయకున్ని ఎన్నుకోవడానికే పని చేయాలనీ సూచ్చించారు. ప్రతీ ముదిరాజ్ బిడ్డ రాజకీయ చైతన్యం తో పని చేసిన రోజే గ్రామం నుండి అసెంబ్లీ వరకు "వాటా"ను మనం పొందడానికి ఉద్యమించాలని, వ్యూహంతో పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తూర్పు రాజులు ముదిరాజ్ నాగిరెడ్డిపేట మండల మహాసభ అధ్యక్షులు బాలయ్య ముదిరాజ్, ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు ప్యాలాల రాములు ముదిరాజ్, యువత కన్వీనర్ సంతోష్ ముదిరాజ్, గాందరి సొసైటీ డైరెక్టర్ బాబా ముదిరాజ్, రవి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నారాయణ ముదిరాజ్, గ్రామ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, మహిళలు, యువత, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**సూర్య- మోపాల్**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని, నిజామాబాద్, భోదన్, అర్మూర్, పరిధిలోని అన్ని ప్రాంతాలలో భారీ వర్షాలుకురుస్తున్న నేపత్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో వర్షాలు పడుతున్న నేపత్యంలో నీటి నిల్వలు లోతట్టు ప్రాంతాలలో వరద ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. చేరువుల కింది భాగంలో మత్తడి నీరు పోస్తుందని అటు వైపు వెళ్లకుండా దూరంగా ఉండాలన్నారు. ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూసించారు. విద్యుత్ తీగలు తెగిన చోట దూరంగా ఉండాలన్నారు. తమ పిల్లలను ఒంటరిగా, స్నేహి తులతో ఈతకు పంపవద్దని, పిల్లల గురించి తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని బాధ్యత తల్లిదండ్రులపై ఉందని గుర్తు చేశారు. ఏదైనా ప్రమాదం జరగక జాగ్రత్తలు ముందు తీసుకోవడ%శీ% ముఖ్యమని, స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకూడదని చేప్పారు. రోడ్డు పై వెళ్ళేటప్పుడు చెట్లు పడతాయని జాగ్రత్తగా వెళ్లాలని చూసించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండ హెల్మెంట్ ధరించాలని, ఏమైన సమస్య ఎదురైతే, సంబందిత పోలీసులకు డయాల్ 100 సమాచారం అందించాలని కోరారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రయాణం చేయాలి

## - ఎస్సై దీపక్ కుమార్

**సూర్య,లింగంపేట్**

రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రయాణం చేయాలని లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్ వాహనదారులకు సూచించారు.ఆదివారం ఆయన పోలీస్ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని కరీంనగర్ డైరీ ప్రాంతంలో వెహికల్ చెకింగ్ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు.మద్యం తాగి వాహనాలు నడిపి తమ విలువైన ప్రాణాలపైకి తెచ్చుకోవద్దని పేర్కొన్నారు.తల్లి,దండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. రాష్ డ్రైవింగ్,విశౌట్ లైసెన్స్ వెహికల్ నడిపితే చట్ట రిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

**సూర్య,బీర్కూర్**

బీర్కూర్ మండల కేంద్రంలోని బాన్సువాడ రహదారిపై కామప్ప చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకోని నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు సంఘం అధ్యక్షులు మల్లూరు సాయిలు మాట్లాడుతూ బీర్కూరు గ్రామానికి చెందిన నల్లజేరు జ్యోతి కి అదే గ్రామానికి చెందిన నర్రసాయిలు అనే వ్యక్తి ప్రేమ పేరుతో మోసం చేసి రోడ్డున పడేసాడని, నిందితునికి అనేకమంది మహిళలతో అక్రమ సంబంధం ఏర్పరుచుకుని మాయమాటలు చెప్పి అన్యాయం చేసాడని నిందితునిపై మరియు అతని అనుచరులపై కఠిన చర్యలు తీసుకునేంతవరకు పోరాడుతుంటామని ఆయన తెలిపారు. అలాగే జ్యోతి వారి కుటుంబ సభ్యులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని బాధిత మహిళకు, ఆమె కుమారుడికి తగిన న్యాయం జరిగేంతవరకు నిందితునికి వదలమని వారు హెచ్చరించారు. అధికారులు స్పందించి బాధితురాలకు న్యాయం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకుడు బాల్ రాజ్, మాల సంఘం నాయకులు కోరేమే రఘు, బాబయ్య, విశాల్, బస్వంత్, మేడే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణి ప్రాజెక్టులోకి 330 క్యూసెక్కుల వరద

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల శివారులోని నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువన ఉన్న కళ్యాణి ప్రాజెక్టులోకి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి ఆదివారం 330 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. కళ్యాణి ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 409.50 మీటర్ల కాగా ప్రస్తుతం 408.00 మీటర్ల నీరు నిల్వ ఉంది. ఎగువ నుండి నీరు వస్తున్న నేపథ్యంలో ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తివేసి 330 క్యూసెక్కుల నీటిని దిగువ ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువలోకి విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా వర్షాలతో వాగులు,వంకలు పొంగి ప్రవహిస్తునందున ఆయకట్టు ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

